తీరనున్న ప్రయాణ కష్టాలు !

- మాధారంకలాన్‌–ఇటుకులపహాడ్ రోడ్డుకు రూ. 3.50 కోట్లు మంజూరు
- టెండర్ ప్రక్రియ కూడా పూర్తి

శాలిగౌరారం : సుదీర్ఘకాలంగా మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రయాణ కష్టాలు ఇక తీరనున్నాయి. అధ్వానస్థితిలో ఉన్న శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహాడ్–మాధారంకలాన్ పంచాయతీరాజ్ రోడ్డు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందనుంది. స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కృషితో ప్రభుత్వం సీఆర్‌ఆర్(కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్డు) నిధుల నుంచి రూ. 3.50 కోట్ల నిధులను మంజూరు


మాధారంకలాన్‌–ఇటుకులపహాడ్ రోడ్డు

చేసింది. అన్ని రకాల అనుమతులు రావడంతోపాటూ టెండర్ ప్రక్రియ కూడా పూర్తికావడంతో రోడ్డు నిర్మాణ పనులను ఈ నెల 4న స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రారంభించారు.

రూ. 3.50 కోట్లు మంజూరు

మాధారంకలాన్‌–ఇటుకులపహాడ్ వరకు 3.7 కిలోమీటర్ల పొడవు ఉన్న రోడ్డును సీఆర్‌ఆర్(కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్డు) నిధుల నుంచి రూ. 3.50 కోట్లతో బీటీరోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు. ఈ రోడ్డు గుంతలమయంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీటీ మొత్తం తేలిపోయి మట్టి రోడ్డులా మారింది. వర్షం వచ్చినప్పుడు రోడ్డు బురదమయంగా మారుతోంది. గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. రోడ్డు పూర్తి స్థాయితో అభివృద్ధి చెందినట్లయితే ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి.

నాణ్యతాప్రమాణాలు పాటించాలి

మండలంలోనే ఇటుకులపహాడ్ రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డు మొత్తం గుంతలమయంగా ఉంది. నాటి బీటీ రోడ్డు మట్టి రోడ్డుగా తయారైంది. రోడ్డు మొత్తంలో మీటరు పొడవు కూడా బీటీ లేదంటే రోడ్డు పరిస్థితి ఏవిధంగా ఉందో ఊహించవచ్చు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.



–అల్లి సైదులు, సర్పంచ్, ఇటుకులపహాడ్

ప్రజలు సహకరించాలి

మాధారంకలాన్‌–ఇటుకులపహాడ్ రోడ్డు అభివృద్ధి పనులను నిర్ణీత కాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. రోడ్డు అభివృద్ధి పనులకు అంతరాయం కలుగకుండా ప్రజలు, వాహనదారులు సహకరించాలి.

–భరత్, పంచాయతీరాజ్ ఏఈ, శాలిగౌరారం మండలం

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశా

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


ఎన్నికల ప్రచారం చేస్తున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేశానని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి తనను దీవించి గెలిపించాలని నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని 4, 5, 21 వార్డుల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వచ్చి మాయమాటలు చెప్పే వ్యక్తులను నమ్మి మోసపోవద్దని కోరారు. రాష్ట్రంలోనే నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. ప్రధాన రహదారి నుంచి మహిళా ప్రాంగణం వరకు అధ్వానంగా ఉన్న రోడ్డును రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని తెలిపారు. నల్లగొండ పట్టణంలోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేసి ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించానన్నారు. కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో అన్ని వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, కౌన్సిలర్లు పున్న గణేశ్, ఫరహత్ ఫర్జానా ఇబ్రహిం తదితరులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కనగల్ : మండల పరిధిలోని శేరి లింగోటం, తిమ్మన్నగూడెం, ఏమిరెడ్డిగూడెం, పగిడిమర్రి, కురంపల్లి, మదనాపురం, రాంచంద్రాపురం గ్రామాల్లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఏపీఎం బత్తుల నరహరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున బుధవారం నల్లగొండ పట్టణంలోని సతీష్‌నగర్, బస్టాండ్, దారుషాఫా కాలనీ, డాక్టర్స్ కాలనీలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రపంచ అనస్తీషియా డే


డాక్టర్లను సన్మానిస్తున్న ఐఎంఏ సభ్యులు

నల్లగొండ టౌన్ : ప్రపంచ అనస్తీషియా డేను మంగళవారం నీలగిరి ఐఎంఏ భవన్‌లో నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు డాక్టర్లను సన్మానించారు. ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు, డాక్టర్లు గోపాల్‌రెడ్డి, రమేష్, ప్రవీణ్, విజయ్, రాజేశ్వరి, విశ్వజ్యోతి, కీర్తి, వినోద్, ప్రశాంత్, శోభ, అవంతి, నరహరి, శోభన్‌బాబు, చైతన్య, లావణ్య, శశాంక్, శివపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి ముత్యాలమ్మ పండుగ

కనగల్ : మండల పరిధిలోని జి యడవల్లి గ్రామంలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహించే ముత్యాలమ్మ పండుగను విజయవంతం చేయాలని శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ వేడుకలను శివదుర్గ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

క్రికెట్ కిట్ అందజేత

చండూరు : మున్సిపాలిటీ కేంద్రంలో పలువురు క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను కాంగ్రెస్ నాయకుడు మంచుకొండ సంజయ్ మంగళవారం అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా లింగస్వామి

మర్రిగూడ : కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని మేటిచందాపురం గ్రామ పంచాయతీ పరిధి ఇందుర్తి గ్రామానికి చెందిన ఏరుకొండ లింగస్వామి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మోహన్ చేతుల మీదుగా మంగళవారం లింగస్వామి నియామక పత్రం అందుకున్నారు.

హనుమాన్ శక్తి జాగరణ సమితి కమిటీ ఎన్నిక

నాంపల్లి : హనుమాన్ శక్తి జాగరణ సమితి నాంపల్లి మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కర్నాటి గోవర్ధన్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా గడ్డి యాదయ్యగురుస్వామి, నాంపల్లి మండల గౌరవ అధ్యక్షుడిగా పల్లె సాయిల్ గురుస్వామి, సాగర్ల యాదగిరి, కొండపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా జంపాల ఆంజనేయులు, కోశాధికారి ఉగ్గపల్లి శ్రీను ఎన్నికయ్యారు.

ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థుల ప్రకటన

నల్లగొండ టౌన్ : ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్‌పీ) తరఫున నల్లగొండ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో బరిలో నిలిచే అభ్యర్థుల పేర్లను మంగళవారం పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీను, రవి ప్రకటించారు. నల్లగొండ అసెంబ్లీ స్థానం నుంచి పుల్లెంల శంకర్, నకిరేకల్ నుంచి యాతాకుల వెంకన్న, నాగార్జునసాగర్ నుంచి మామిడి సైదులు(జగన్), మిర్యాలగూడ నుంచి తరి ఎల్లయ్యను బరిలో ఉంచనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడత జాబితాను ఈ నెల 20న, మూడవ విడత జాబితాను ఈ నెల 26న ప్రకటించనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, వినోద్, కృష్ణ యాదవ్, పురాణం సతీష్ పాల్గొన్నారు.

‘కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరగొద్దు’

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీలో తనకు జరిగిన అన్యాయం పార్టీ కోసం జెండా మోపిన ఏ ఒక్క కార్యకర్తకు జరగవద్దని కాంగ్రెస్ నేత దైద రవీందర్ అన్నారు. నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు ఏ పదవీ రాకున్నా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో చేర్చాలి

కేతేపల్లి : గొర్రెల పెంపకందార్ల సమస్యలను కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ గొర్రెల పెంపకందార్ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్య యాదవ్ మంగళవారం గాంధీభవన్‌లో మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబుకు విన్నవించారు. ఆయన వెంట నకిరేకల్ మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కట్టంగూర్ మండల బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ గెలుపునకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు చెవుగోని జనార్దన్, పెద్ది బాలనర్సింహగౌడ్, నోముల వెంకటేశ్వర్లు, అంతటి శ్రీను ఉన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపునకు కృషిచేయాలని జెడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని నారెగూడెం, నల్లగుంటబోలు, బొల్లేపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, ఊట్కూరి శంకర్, పులిగిల్ల వెంకన్న, మేకల శివ, పోతరాజు నాగేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ


బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే కిశోర్ దంపతులు

- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్

శాలిగౌరారం : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో మంగళవారం రాత్రి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్–కమల దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. మండలస్థాయిలో బతుకమ్మ పోటీలను నిర్వహించిన మండల కబడ్డీ అసోసియేషన్‌ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం బతుకమ్మ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంటా లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కందుల అనితారెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ అయితగోని సునిత, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న పాల్గొన్నారు.

వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న గోపాల్‌రెడ్డి

నార్కట్‌పల్లి : మండలంలోని మాధవ ఎడవల్లికి చెందిన పాశం గోపాల్‌రెడ్డి (ఎన్‌ఆర్‌ఐ) మరి కొంతమంది ఆ గ్రామ సర్పంచ్ సామ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఉప సర్పంచ్ కొప్పు నాగరాజు, గ్రామ మాజీ అధ్యక్షుడు కొప్పు సైదులు, మరో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌లో చేరిన పొనుగోడు సర్పంచ్

కనగల్ : మండల పరిధిలోని పొనుగోడు సర్పంచ్ మెరుగు శివయ్య మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శివయ్యకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. శివయ్య కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచినప్పటి గతంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

ఎంపీటీసీ భర్త కాంగ్రెస్‌లో చేరిక

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలం జంగారెడ్డిగూడెం ఎంపీటీసీ ముత్తినేని అనూష భర్త నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం నల్లగొండలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన నివాసంలో నాగేశ్వరరావుకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

నిధుల మంజూరుపై హర్షం

కేతేపల్లి : మండలంలోని ఇనుపాముల గ్రామంలో హైవే వెంట సర్వీసు రోడ్డు నిర్మాణానికి ఎన్‌హెచ్ఏఐ అధికారులు నిధులు మంజూరు చేయడం పట్ల రోడ్డు ప్రమాద బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెనగాని వెంకన్నగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట వైపు జంక్షన్ వరకు 500 మీటర్ల మేర సర్వీసు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు.

ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బీ ఫాం అందుకున్న పిల్లి రామరాజు

నల్లగొండ టూటౌన్ : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీఫాం అందుకున్నట్లు పిల్లి రామరాజుయాదవ్ మంగళవారం తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్‌దీప్‌రెడ్డి తనకు బీఫాం అందజేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న, పరంగి రాము తదితరులు పాల్గొన్నారు.

‘ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్ ఎవరికీ ఇవ్వలేదు’

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్ నల్లగొండ నియోజకవర్గంలో ఇంకా ఎవరికీ కేటాయించలేదని పార్టీ ఎన్నికల కమిటీ రాష్ట్ర చైర్మన్ కటకం మృత్యుంజ తెలిపారు. మంగళవారం నల్లగొండలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు యువకులు పార్టీలో చేరారు. ఈ సమావేశంలో వడ్డెబోయిన సైదులు, శ్రీధర్, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రామరాజు విజయం సాధించాలని పాదయాత్ర

కనగల్ : నల్లగొండ ఎమ్మెల్యేగా పిల్లి రామరాజు యాదవ్ విజయం సాధించాలని కోరుతూ నల్లగొండ పట్టణంలోని 8వ వార్డుకు చెందిన బొద్దున స్వామి ఆధ్వర్యంలో పలువురు నాయకులు దుప్పలపల్లి రోడ్డులో గల ఎల్లమ్మ తల్లి దేవస్థానం దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం వరకు మంగళవారం పాదయాత్ర చేశారు. అనంతరం ఆలయంలో రామరాజు పేరిట అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

పొనుగోడులో మాదగోని ఎన్నికల ప్రచారం

కనగల్ : మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పులకలం భిక్షం, మాదగాని సాయన్న, మండల ప్రధాన కార్యదర్శి గోన ప్రవీణ్ రావు, మండల ఉపాధ్యక్షుడు బల్గూరి రాంబాబు, బీజేవైఎం మండల అధ్యక్షుడు వట్టికోటి దుర్గ , గోపి, బిక్షమాచారి, ప్రసాద్, ఓర్సు శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అవతారంలో దుర్గామాత

చిట్యాల : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్యాల మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో అమ్మవారు మంగళవారం అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని కాషాయ వస్త్రంతో అలంకరించి 108 రకాల ప్రసాదాలతో నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, పూజారి దౌలాతాబాద్ వాసుదేవశర్మ, ఎండోమెంట్ అధికారి నాగిరెడ్డి, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తి పూజలు

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డు సంతోష్‌నగర్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహం వద్ద నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు చేశారు. బుస్సా శ్రీనివాస్–లక్ష్మీ సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కట్టంగూర్ : దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కట్టంగూర్‌లోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య దంపతులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెల్లా అంజమ్మ భక్తులు ఉన్నారు.

శాలిగౌరారం : దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

నార్కట్‌పల్లి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నార్కట్‌పల్లిలోని 13వ వార్డు కనకదుర్గ కాలనీలో ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహం వద్ద మంగళవారం హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పసునూరి శ్రీనివాస్, అమరవాది రాములు, చల్లా వాసుదేవ్, రాధారపు భిక్షం, ప్రజాపురం రాములు, పాశం శ్రీనివాస్‌రెడ్డి, మల్లిపల్లి శ్రీను, నర్సింహాచారి, రఘు, రవీందర్, రాజు, రామలింగయ్య, శ్రవణ్, వీరేశం, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


నకిరేకల్ : పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి


కట్టంగూర్ : పూజలో పాల్గొన్న ఎంపీపీ, తదితరులు


నార్కట్‌పల్లి : హోమం నిర్వహిస్తున్న అర్చకులు


చిట్యాల : 108 రకాల ప్రసాదాలతో నివేదన చేస్తున్న మహిళలు

మునుగోడు : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మునుగోడు మండల కేంద్రంలోని కనకదుర్గ ఆలయం వద్ద నెలకొల్పిన దుర్గాదేవి విగ్రహం వద్ద మంగళవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ పురోహితుడు తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేయాలి

నల్లగొండ : ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు బీసీలకు కేటాయిస్తామనే ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేయాలని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ కోరారు. మంగళవారం నల్లగొండలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గంలో 60 శాతం ఉన్న బీసీలు కోమటిరెడ్డిని నాలుగుమార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ఈసారి ఆయన తన సీటును బీసీలకు ఇవ్వాలని కోరారు. తిప్పర్తి మండలంలో లక్షలాది రూపాయల తన సొంత డబ్బు ఖర్చు చేసి అనేకమంది సర్పంచులను, ఎంపీటీసీలను గెలిపించి కాంగ్రెస్ పార్టీని నిలబెట్టానని తెలిపారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనను అణచివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, కాకునూరి నారాయణ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తండు సైదులుగౌడ్

- ఆకట్టుకున్న కళా ప్రదర్శన









దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని రాక్‌హిల్స్ కాలనీలో మంగళవారం అమ్మవారి వేషధారణలో చిన్నారులు అలరించారు. ప్రదర్శన అనంతరం బహుమతులు అందజేశారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

పీఆర్‌టీయూ భవన్‌లో బతుకమ్మ వేడుకలు

నకిరేకల్ : స్థానిక పీఆర్‌టీయూ భవన్‌లో నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం మండలాల పీఆర్‌టీయూ మహిళా ఉపాధ్యాయులు మంగళవారం బతుకమ్మ వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎస్ ప్రధానోపాధ్యాయులు నంద్యాల సత్యనారాయణ దంపతులు బహుమతులు అందజేశారు. పీఆర్‌టీయూ నకిరేకల్ మండల అధ్యక్షురాలు కడారి అనితారెడ్డి, ప్రతినిధులు సునీత, రాపోలు శైలజ, కవిత, యాదప్రియ పాల్గొన్నారు.


బతుకమ్మ వేడుకల్లో ఉపాధ్యాయినులు

గట్టుప్పల్‌లో కాంగ్రెస్ ప్రచారం

చండూరు(గట్టుప్పల్) : మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సామల యాదయ్య ఆధ్వర్యంలో మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెదగాని నరేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పగిళ్ల ఆది, పున్న శివ, ఎండీ అబ్బాస్, మొద్దు గణేశ్, పగిళ్ల గణేశ్, వంశీ, ఎండీ యూసఫ్ ఖమ్మం మహేష్, సాయి పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

మునుగోడు : మండల సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆర్. భాస్కర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

నగదు, మద్యం పట్టివేత

శాలిగౌరారం: మండలంలోని వంగమర్తి సమీపంలో 365వ నంబర్ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీల్లో భాగంగా మంగళవారం రూ.3.60 లక్షలు పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ సతీష్ తెలిపారు. సరైన ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసిన నగదును జిల్లా ట్రెజరీలో డిపాజిట్ చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

రూ.80 వేల నగదు స్వాధీనం

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి పోలీసులు రూ.80 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన సంకర సాయిలు మంగళవారం బొలేరో వాహనంలో మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో తిప్పర్తి పోలీసు స్టేషన్ ఎదుట జరిపిన తనిఖీల్లో సాయిలు వద్ద రూ. 80 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డబ్బును జిల్లా ట్రెజరీకి అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నాంపల్లి : తనిఖీల్లో భాగంగా నాంపల్లి పోలీసులు మంగళవారం చందంపేట మండలానికి చెందిన రామలింగం గౌడ్ వద్ద రూ.2,70,000 పట్టుకుని సీజు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. మర్రిగూడెం మండలం నుంచి నాంపల్లి మీదుగా రామలింగం గౌడ్ బైక్‌పై వెళ్తున్న క్రమంలో నాంపల్లి శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా రామలింగం గౌడ్ వద్ద రూ.2,70,000 నగదు పట్టుబడిందని ఎస్‌ఐ లచ్చిరెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

రామగిరి(నల్లగొండ) : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన తిప్పర్తి మండలంలో చోటుచేసుకుంది. వివరాలు నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామానికి చెందిన ఉప్పనూతన వెంకన్న(47) నల్లగొండ నుంచి తిప్పర్తి వైపు బైక్‌పై వెళ్తుండగా రామలింగాలగూడెం వద్ద మంగళవారం సాయంత్రం బైక్‌పై నుంచి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో వెంకన్న తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నకిరేకల్ : మండలంలోని నోముల జెడ్పీ హైస్కూల్‌లో 1988–89 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. 34 ఏళ్ల తరువాత ఒక్కచోట కలుసుకుని అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లతీఫ్, రావిరాల దయాకర్, బెల్లి సత్యం, సురేందర్‌రెడ్డి, కందుల శ్రీను, సరళ, అలివేలు, లక్ష్మీ, రజిత, మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు